విషయము నంబరు :- 520

విషయము :- ఉడా - ప్లానింగు - సర్వే నం.30/2 గోపాలపట్నంలో అల్ సెయింట్సు స్కూలు బిల్డింగు నిర్మించుటకు ఆమోదముకొరకు చెల్లించవలసిన డవలప్‌మెంటు కాస్టు రూ.16,762/- లు తొలగించుటకు ఆమోదము గూర్చి.

- - - - -

ఎజెండా నోటు :-

గోపాలపట్నంలోని సర్వే నం.30/2 లో అల్‌సెయింట్సు కాన్వేంటు స్కూలు, కరస్పాండెంటు శ్రీమతి వి.కమలాదేవి వారి స్కూలు బిల్డింగు నిర్మాణము అనుమతి కొరకు ప్లానులు దాఖలు చేసి యున్నారు.

ఈ ప్లానులను పరిశీలించి మిగిలిన డవలప్‌మెంటు చార్జీలు రూ.16,762/- లు కట్టు షరతుపై ఆమోదించిరి.

మిగతా విద్యా సంస్థలగు, సత్యసాయి స్కూలు, విశాఖ టింపాని స్కూలు, గీతామ్ కాలేజీ మరియు న్యాయ విద్యా పీఠము, మధురవాడ మొదలగు వాటికి డవలప్‌మెంటు కాస్టు మొత్తము తొలగించి వారికి ప్లానులు ఆమోదము ఇచ్చి యున్నారని ధరఖాస్తుదారుడు పిటిషన్ పెట్టి యున్నారు.

ఈ సంధర్భముగా తెలియజేయునదేమనగా, ఉడా వారి రిజల్యూషను నం.125/14, తే 8-12-85 దీలో ఎండాడ వద్దగల గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (గీతామ్ కాలేజీ)కు, గవర్నమెంటు ఇన్‌స్టిట్యూటుగా అండర్ సెక్షను 27(4) ఆఫ్ ఎ.పి.యు.ఎ. (డవలప్‌మెంటు) ఆక్టు 1975 గుర్తించి వారికి రూ.59,851/- లు డవలప్‌మెంటు చార్జీలు తొలగించి ప్లానులు ఆమోదించినారు. గీతామ్ కాలేజీ నుండి ఉడావారు డవలప్‌మెంటు కాస్టు వసూలు చేయ లేదు.

సత్యసాయి స్కూలు, ముమ్మలవానిపాలెం మరియు టింపాని స్కూలు, విశాఖపట్నం మొదలగు నవి ఆమోదింపబడిన లేఅవుటులో ఉన్నందున వాటికి డవలప్‌మెంటు కాస్టు అక్కర లేకపోయినది.

శ్రీమతి కమలాదేవి మరియు తెలిపినదేమనగా, ఎండాడలోని గీతామ్ కాలేజీ ఏరియా మరియు న్యాయ విద్యా పరిషత్ మధురవాడ ఏరియా ఇప్పటికి పూర్తిగా అభివృద్ధి పరచలేదు మరియు అవి ఆమోదింపబడిన లేఔట్లలో లేవు. కాని అల్ సెయింట్సు కాన్వెంటు స్కూలు సర్వే నం.30/2 గోపాలపట్నం పెందుర్తి మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్నది. మరియు ఇతర అన్నివిధములైన ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ సదుపాయములైన రోడ్లు, కరెంటు మరియు నీటిసరఫరా అన్నియు కలిగి యున్నది. మరియు అల్ సెయింట్సు కాన్వేంటు రిజిస్టరు సొసైటీ చే నడుపబడు చున్న తెలుగుమీడియమ్ ఉచిత విద్యాసంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే గుర్తింప బడినది.

పైన తెల్పిన విద్యాసంస్థలకు వేటికీ డవలప్‌మెంటు కాస్టు తీసుకొనలేదు కాబట్టి శ్రీమతి కమాలా దేవి గారు నాడ వారి అల్ సెయింట్సు కాన్వెంటుకు చెల్లించవలసిన రూ.16,762/- లు తొలగించవమని కోరు చున్నారు.

కాన ఈ విషయము ఉడా బోర్డు ముందుంచడ మైనది.

21. 520 Approved. [signature]
22/12/88